GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

GSTIN-NO : 36FKPSI308PIZX
Cell : 8919710365
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
epaper:tmedia.net.in YouTube
టి మీడియా ఆన్లైన్ సర్వీస్ & న్యూస్ ఏజెన్సీ
మీరు ఉన్న దగ్గర నుండే సేవలకోసం కాల్ చేయండి : 8500515365
➤ కేంద్రం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ, స్వదేశీ విద్య కోసం ఇచ్చే ఆర్థిక సహాయాల దరఖాస్తులు ప్రాసెసింగ్
➤ ఎమ్మెల్సీ ఓటు, జనరల్ ఓటు నమోదు కోసం
➤ లేబర్ డిపార్ట్మెంట్ లైసెన్స్ అప్లికేషన్ ప్రాసెసింగ్
➤ కేంద్ర ప్రభుత్వ నిబంధనలతో డిజిటల్ మీడియా నిర్వహణ కోసం
➤ ప్రభుత్వ పథకాలు ఇతర కాంపిటేటివ్ పరీక్షల దరఖాస్తులు ప్రాసెసింగ్ తదితర ఆన్లైన్ సర్వీస్‌లు

సంపుటి : 6 | సంచిక : 194 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం : ఫిబ్రవరి 28-2024 | పేజీలు : 3






## సోనియమ్మ మాట ఇచ్చారంటే అది

# శిలాశాసనం

## ప్రతి హామీని నెరవేరుస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి

## ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ల ప్రారంభం

**మీడియా, ఫిబ్రవరి 27, హైదరాబాద్ :**

ఎవరు ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరిగా నెరవేరుస్తుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అభయహస్తం గ్యారెంటీల్లో భాగంగా ఇవాళ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను రేవంత్ రెడ్డి మంగళవారం సచివాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇంట్లో వెలుగులు నింపేందుకు సోనియాగాంధీ ఆరు గ్యారంటీలను తెలంగాణ ప్రజలకు అంకితమిచ్చారని చెప్పారు. సోనియాగాంధీపై విశ్వాసంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం కట్టబెట్టారన్నారు. నిజమైన లబ్ధిదారులకు, అర్హులకు పథకాలను అందించడమే ప్రజా పాలన ఉద్దేశమన్నారు. అందులో భాగంగా ఇవాళ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలు ప్రారంభించుకుంటున్నామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా పథకాలను సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. మహిళల కళ్లలో ఆనందం చూడాలనే రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. పేదలకు పథకాలు చేరేలా అధికారులు విధి విధానాలు రూపొందించారని చెప్పారు.ఆర్థిక నియంత్రణ పాటిస్తూ పేదలకు ఇబ్బంది కలగకుండా పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో తమ ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంపై తండ్రీ కొడుకులు, మామా అల్లుళ్లు తప్పుడు ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సోనియమ్మ మాట టీ ఇచ్చారంటే అది శిలాశాసనం అన్నారు. సోనియా గాంధీ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు.లాశాసనం అన్నారు. సోనియా గాంధీ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు.

## మార్చి 1న బీఆర్ఎస్ పార్టీ

# ఛలో మేడిగడ్డ

### పిలుపు ఇచ్చిన కేటీఆర్




**టీ మీడియా, ఫిబ్రవరి 27, హైదరాబాద్ :**

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలను కాంగ్రెస్ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డే అన్నట్టు ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ రైతాంగానికి కామధేనువు.. తెలంగాణకు జీవధార కాళేశ్వరం అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఆపడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా కేసీఆర్ దీన్ని పూర్తి చేశారని చెప్పారు. మార్చి 1న ఛలో మేడిగడ్డ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి వివరిస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీలో మొత్తం 84 పిల్లర్లు ఉంటే అందులో 3 కుంగిపోయాయని, మూడు పిల్లర్లు కుంగితే బ్యారేజీ మొత్తం కొట్టుకుపోయినట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని మండిపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు నీళ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ కన్నీళ్లు పెట్టిందని విమర్శించారు. రాష్ట్రంలో వందల కిలో మీటర్లు గోదావరి నది ప్రవహిస్తున్నా గతంలో తెలంగాణ ఎడారిగా ఉండేదన్నారు. 'తలాపున పారుతోంది గోదావరి.. మన చేను, సేలక ఎడారి' అని పాటాలు రాశారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ జలయజ్ఞం చేపట్టిందని.. కానీ అది జలయజ్ఞం కాదు ధనయజ్ఞం అని ఎద్దేవా చేశారు. ఆనాడు 52 వేల కోట్ల అవినీతి జరిగిందని కాగ్ రిపోర్ట్ ఇచ్చిందన్నారు. అప్పట్లో శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అన్యాయం జరిగిందంటూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ గర్జించిందని గుర్తు చేశారు. కేంద్రం, ఏపీ, మహారాష్ట్రలోనూ కాంగ్రెస్ అధికారంలోకి ఉన్నా ప్రాజెక్టుల కోసం అనుమతులు తీసుకురాలేదని విమర్శించారు. తమ్మిహట్టి అన్నారు, తట్టెడు మట్టి తీయలేదు.. కనీసం మహారాష్ట్రతో అంతరాష్ట్ర ఒప్పందం కూడా చేసుకోలేదని ధ్వజమెత్తారు. మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరుతో క్రాంటాక్టర్లకు రూ.52 వేల కోట్లు కట్టాబెట్టారని ఆరోపించారు. ఆనాటి కాంగ్రెస్ సర్కార్ పదేళ్లు టైమ్ పాస్ చేసిందని సీరియస్ అయ్యారు. గోదావరి నీళ్లను తెలంగాణకు మళ్లించేందుకు కేసీఆర్ భగీరథ ప్రయత్నం చేశారని చెప్పారు.

## రాష్ట్రంలో మూడు చోట్ల

# ఫార్మ విలేజ్‌లు ఏర్పాటు చేస్తాం

### సిఎం రేవంత్ రెడ్డి




**టీ మీడియా, పిబ్రవరి 27, హైదరాబాద్ :**

రాష్ట్రంలో మూడు చోట్ల ఫార్మా విలేజ్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం తెలిపారు. త్వరలో జీనోమ్ వ్యాలీ ఫేజ్-2ని కూడా ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. హైదరాబాద్ వేదికగా జరుగుతున్న బయో ఏషియా సదస్సులో ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో హైదరాబాద్‌ను లైఫ్ సైన్సెస్‌కు రాజధానిగా చేస్తామని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రంగా 1/3 వంతు ఫార్మా ఉత్పత్తులను ప్రపంచానికి సరఫరా చేయడం సంతోషదాయమని అన్నారు. హైదరాబాద్ ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగాల్లో అగ్రగామిగా ఉందని వివరించారు రేవంత్ . ఇప్పటికే దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహించిన అంతర్జాతీయ పారిశ్రామిక సదస్సులో పాల్గొని రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల మేర పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కొవిడ్ అనంతరం ప్రజలు ఆరోగ్యంపై దృష్టి సారించామన్నారు. లైఫ్‌సైన్సెస్ రాజధాని మన నగరం అని అనడంలో ఎలాంటి సందేహం లేదంటూ ప్రపంచంలో మూడు కొవిడ్ వ్యాక్సిన్‌లు వచ్చాయని, వాటిలో ఒక వ్యాక్సిన్‌ను అందించిన ఘనత హైదరాబాద్‌కు దక్కిందని గుర్తు చేశారు. ఎన్నో పరిశోధనలకు నిలయంగా మన భాగ్యనగరం ఉందని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ, స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహం అందించడంతో పాటు ఎంఎస్ఎంఈలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వెల్లడించారు. ఫార్మా రంగంలో సవాళ్లను తాను అర్థం చేసుకోగలనని అన్నారు. ఇటీవల కొంత మంది ఫార్మా రంగ ప్రతినిధులతో సమావేశమయ్యాయని, ప్రభుత్వ పరంగా ఈ రంగానికి బాసటగా నిలుస్తామని అని భరోసా ఇచ్చారు.విద్యార్థులకు చదువుతో పాటు ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించేలా తగిన శిక్షణ ఇచ్చేలా విధానం రూపొందిస్తున్నామన్నారు. మూడు రోజుల పాటు జరిగే సదస్సులో 100 మందికి పైగా ప్రముఖ శాస్త్రవేత్తలు, ప్రపంచ దేశాల విదేశీ ప్రతినిధులు ఇందులో పాల్గొంటున్నారు.

## వచ్చే సోమవారం నాటికి

# కాల్పుల విరమణపై ప్రకటన

### అమెరికా అధ్యక్షుడు బైడెన్



**టీ మీడియా, పిబ్రవరి 27, న్యూయార్క్**

వచ్చే సోమవారం నాటికి గాజాపై కాల్పుల విరమణ ప్రకటించే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు బైడెన్ పేర్కొన్నారు. న్యూయార్క్ పర్యటన సందర్భంగా బైడెన్ మీడియాతో మాట్లాడారు. చర్చలు కొనసాగుతున్నాయని తమ జాతీయ భద్రతా సలహాదారు వెల్లడించారని, అయితే ఇంకా పూర్తికాలేదని అన్నారు. పాలస్తీనా భూభాగంపై కొనసాగుతున్న మానవ సంక్షోభం మధ్య, ఇజ్రాయిల్ హమాస్‌ల మధ్య కాల్పుల విరమణకు సంబంధించి ఈజిప్ట్, ఖతార్, అమెరికా, ఫ్రాన్స్ ఇతర ప్రాంతాల ప్రతినిధులు చర్చలు జరుపుతున్న సంగతి తెలిసిందే. గాజాపై దాడిని నిలిపివేయాలని, ఇజ్రాయిల్ బందీలను విడుదల చేయాలని కోరుతున్నారు. పలువురు ప్రతినిధులు, గాజా పాలకులు (హమాస్ నేతలు లేకుండా) వారాంతంలో పారిస్‌లో సమావేశమయ్యారు. తాత్కాలిక కాల్పుల విరమణ కోసం బందీల విడుదలకు సంబంధించి ప్రాథమికంగా ఓ అవగాహనకు వచ్చారని వైట్ హౌస్ జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్ పేర్కొన్నారు. పారిస్ సమావేశం అనంతరం ఇటీవల ఈజిప్ట్, ఖతారీ, అమెరికాతో పాటు ఇజ్రాయిల్, హమాస్ ప్రతినిధులు కూడా సమావేశమయ్యారని ఈజిప్ట్ మీడియా వెల్లడించింది. ముస్లింల పవిత్రమాసమైన రంజాన్‌కు ముందు సంధి నెలకొనాలని ఆశిస్తున్నట్లు పేర్కొంది. వివాదాస్పద అంశాలపై " కొన్ని నూతన సవరణలు" ప్రతిపాదించామని, అయితే కాల్పుల విరమణ, గాజాస్ట్రిప్‌పై సైన్యం ఉపసంహరణకు సంబంధించి ఇజ్రాయిల్ ఎటువంటి స్పష్టమైన వైఖరిని ప్రకటించలేదని హమాస్ వర్గాలు తెలిపాయి.

## కేరళలో రెండు అంకెల సీట్లు గెలుస్తాం : ప్రధాని మోదీ

**టీ మీడియా, పిబ్రవరి 27, తిరువనంతపురం:**



తిరువనంతపురంలోని విక్రమ్ సారాభారు స్పేస్ సెంటర్ సందర్శనకు వచ్చిన ప్రధాన మంత్రి నరేద్ర మోడీ సుమారు 1800 కోట్ల రూపాయిల ఖర్చుతో నిర్మించిన మూడు ప్రధానమైన అంతరిక్ష ప్రయోగాలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించారు. ప్రధాని ప్రారంభించిన వాటిలో శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్లో 'పీఎస్ఎల్వీ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ' భవనం కూడా ఉంది. దీనితో పాటుగా మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో 'సెమీ క్రయోజనిక్స్ ఇంటిగ్రేటెడ్ ఇంజిన్ అండ్ స్టేజ్ టెస్ట్ ఫెసిలిటీ', వి.ఎస్.ఎస్.సి వద్ద 'ట్రైసోనిక్ విండ్ టన్నెల్' కూడా ప్రధాని చేతులు మీదుగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కేరళలో బీజేపీకి రెండు అంకెల సీట్లు వస్తాయని ప్రధాని మోదీ అన్నారు. సెంట్రల్ స్టేడియంలో ఎన్డీఏ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేరళ ప్రజల మనోభావాలను, ఆశయాలు నిజం అయ్యేలా చర్యలు తీసుకోవడం తన గ్యారెంటీగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. కేరళ రాష్ట్రాన్ని తమ పార్టీ ఎన్నడూ ఓటు బ్యాంకు రాజకీయాలతో చూడలేదని ఆయన తెలిపారు. 2019లో బీజేపీ ఓట్ల శాతం రెండు అంకెలు దాటిందని, ఇక 2024లో బీజేపీ రెండు అంకెల సీట్లను గెలుచుకోబోతోందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్ల టార్గెట్‌తో పనిచేస్తున్న బీజేపీకి కేరళ కూడా భాగస్వామ్యం అవుతుందని ప్రధాని మోదీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించకున్నా.. కేంద్ర సర్కారు కేరళకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చిందన్నారు. సీపీఎం అవినీతికి పాల్పడుతోందని ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఢిల్లీలో ఆ పార్టీతోనే పొత్తు పెట్టుకుంటున్నట్లు ఆయన ఆరోపించారు.

# 2027 నాటికి మూడో ఆర్థికశక్తిగా భారత్

• రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**టీ మీడియా, ఫిబ్రవరి 27, విశాఖపట్నం :**

2027 నాటికి ప్రపంచ దేశాల్లోనే భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మంగళవారం విశాఖలోని భారత్ రైజింగ్ ఎలైట్ పేరిట మేధావుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ%ాా%. భాష, ప్రాంతీయ వాదం పేరుతో దేశ సమగ్రతకు నష్టం కలిగించే చర్యలు అడ్డుకోవాలని, సౌత్, నార్త్ ఇండియా పేరుతో విభజన కోసం రాజకీయ కుట్రలు జరుగుతున్నాయన్నారు. బీజేపీ ఉత్తరాది పార్టీ కనుక దక్షిణాదిలో పనేంటని అడుగుతున్నారని, హిందీ మాట్లాడని రాష్ట్రాల్లోనూ తాము అధికారంలో ఉన్నామన్నారు. ఏపీలో బీజేపీకి గతం కంటే ఓటు బ్యాంక్ పెరిగిందని, బీజేపీ ఏదో ఒక రోజు అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కుటుంబ పాలన, అవినీతి అనే అంశాలు కాంగ్రెస్ పార్టీకి అమ్మలాంటివి అని రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. రాఫెల్ విమానాలను అడ్డుకునే ప్రయత్నం కాంగ్రెస్ చేసే దేశీయ నైపుణ్యంతో అద్భుతమైన ఉత్పత్తిని సాధిస్తున్నామన్నారు. కేవలం రాజకీయాల కోసమే భారత జనతాపార్టీ లేదని, దేశాన్ని ప్రపంచ అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ట్రిపుల్ తలాక్, సివిల్ కామన్ కోడ్, అయోధ్య రామ మందిరం, ఆర్టికల్ 370 వంటి సాహసోపేత నిర్ణయాలు బీజేపీ అమలు చేసిందన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా అవతరించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రపంచంలోని యూరప్, అమెరికా వంటి దేశాలు సైతం ఆర్థికలోటు విషయంలో ఇబ్బందులు పడుతుంటే మోడీ చొరవతో భారత్‌లో ఆర్థికలోటును నియంత్రించగలిగామన్నారు. స్వప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ%ాా% బీజేపీ అన్ని పార్టీల కంటే భిన్నమైనదని, పేదరిక నిర్మూలన, మహిళల రక్షణ, సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి స్వయం సహాయ యోజన, ముద్ర రుణాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. 2014 ముందు అప్పటి కేంద్ర ప్రభుత్వంలో కేవలం స్కాంలు మాత్రమే ఉండేవని, మోదీ అధికారంలోకి వచ్చాక స్కీములు అందుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని, కేవలం లాభాల బాటలో పయనించే విధంగా కేంద్రం అడుగులు వేస్తుందన్నారు. ఇక విశాఖ రైల్వే జోన్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో భూమి కేటాయించకుండా ఆయా నెపాన్ని కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు.



## మాజీ ఎమ్మెల్యేకు పితృ వియోగం

• తండ్రి నేత్రాలు దానం చేసిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 27, గోదావరిఖని:**



రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ తండ్రి మల్లయ్య 82 మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. గోదావరిఖనిలో చంద్రశేఖర్ నగర్ లోని వారి నివాసంలో మల్లయ్య పార్థివదేహాన్ని ఉంచారు. గతంలో మల్లయ్య సింగరేణి కార్మికుడిగా పనిచేసి రిటైర్ అయ్యారు. తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా మాజీ ఎమ్మెల్యే చందర్ మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి తండ్రి నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. లయన్స్ క్లబ్ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్ ద్వారా మల్లయ్య నేత్రాలను హైదరాబాద్ ఐ బ్యాంకుకు తరలించారు.నేత్రదాతకు జోహార్లు అర్పించారు. తండ్రి నేత్రాలను దానం చేసిన కోరుకంటి చందర్ ను పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి, కార్యదర్శి బంక కళావతి, ప్రతినిధులు, బంకరామస్వామి, రాజేందర్, సారయ్య,భిక్షపతి, గోపాల్, త్రివేది, అన్నపూర్ణ త్రివేది, చంద్రమౌళి, ముకుంద రెడ్డి, దయానంద్ గాంధీ, సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి కె ఎస్ వాసు, పట్టణ కార్యదర్శి బొల్ల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి శ్రావణ కుమార్ కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు చంద్రమౌళి, భీష్మాచారి, రాజమౌళి, అన్నపూర్ణ, శశికళ, శారద, తదితరులు అభినందించారు. మల్లయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులకు హృదయ పూర్వక అభినందనలు

• దయానంద్ ముదిరాజ్

**టీ మీడియా, ఫిబ్రవరి 27, వనపర్తి బ్యూరో :**



ఈ నెల 28 నుంచి నిర్వహించే ఇంటర్ పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థుల కు వనపర్తి నియోజకవర్గ కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ ఒత్తిడి కి గురి కాకుండా అన్ని ప్రశ్నలకు సమాధానం రాస్తూ ఆనంద వాతావరణం కల్పి%శీ%చు కుంటారని మీరు మీకే నమ్మకమై ఉండాలని ఆశించారు. హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసే వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విద్యా సంవత్సర%శీ% రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షలకు పైగా విద్యార్థులు పరీక్షలకు హాజరైతారని తెలుస్తుంది. విద్యార్థులకు ఆర్టీసీ బస్సులను అందు బాటులో ఉంచాలి పరీక్ష కేంద్రాలలో సరైన వసతులు కల్పించాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం ఏ ఒక్క విద్యార్థి కూడా ఇబ్బంది పడకూడదు అని తెలిపారు.

## మృతుని కుటుంబానికి రావుల ఆర్థిక సహాయం

**టీ మీడియా, ఫిబ్రవరి 27, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని 22వ వార్డుకు చెందిన వడ్డే శివమ్మ భర్త వడ్డే వెంకటస్వామి వలస కూలి ప్రమాదంలో మరణించాడు. పేద కుటుంబం అయినందు వల్ల వారికి సహాయం చేయాలని నందిమల్ల.శారద మాజీ కౌన్సిలర్ రావుల చంద్రశేఖరరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన రావుల మృతుని భార్యకు 5000/- రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా రావులకు ఆ కుటుంబ సభ్యులు కృత్షతలు తెలిపారు.

## ఇచ్చిన మాట ఒక్కొక్కటిగా నిలబెట్టుకోనున్న కాంగ్రెస్

**టీ మీడియా, ఫిబ్రవరి 27, వనపర్తి బ్యూరో :**



ఆత్మకూర్ మండల కేంద్రంలో గృహ జ్యోతి 500 రూపాయలకే సిలిండర్ ప్రారంభిస్తున్నట్లు మండల్ కాంగ్రెస్ నాయకులు ఎండి రహమతుల్లా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల దిశగా అడుగులు వేస్తుంది అందులో భాగంగా మన అందరి ప్రియతమ నేత అయినా ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న గృహ జ్యోతి 500 రూపాయలు సిలిండర్ అందరూ సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు మక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ తులసి రాజు యాదవ్, మండల అధ్యక్షులు రాయచూర్ పరమేష్, నల్గొండ శ్రీనివాసులు, గద్దం శీను, అజ్మతుల్లా, రఘు గౌడ్, అబ్దుల్లా, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు సన్మానం

**టీ మీడియా, ఫిబ్రవరి 27, వనపర్తి బ్యూరో :**

అమరచింత మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ని శాలువాతో సత్కరించి వారి సమస్యలపై ఎమ్మెల్యే కి వినతిపత్రం అందించడం జరిగింది. దీనికి ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి పిసిసి చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్, అమరచింత కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదవ సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## అంబటి మల్లన్న జాతరకు మాజీ మంత్రి కొప్పులకు ఆహ్వానం

**టీ మీడియా, పిబ్రవరి 27, ఎండపల్లి :**



ఎండపల్లి మండలం మారేడు పల్లి గ్రామంలో ఈనెల28,29 తేదీన జరగబోయే అంబటి మల్లన్న స్వామి దేవాలయంలో నిర్వహించే మల్లన్న పట్నాల కార్యక్రమానికి ఆలయ కమిటి సభ్యులు,ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నివాసంలో ఆహ్వానపత్రిక అందజేశారు.

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షునికి శుభాకాంక్షలు

• పెబ్బేరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 27, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా డాక్టర్ జి. చిన్నారెడ్డిని నియమించిన సందర్భంగా హైదరాబాదులోని డాక్టర్ జి చిన్నారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకేతో సన్మానించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణలో తమ వంతు పాత్ర విజయవంతంగా ముందుకు నడిపించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎద్దుల విజయవర్దన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుపల్లి మహేశ్వర్ రెడ్డి సాయి రెడ్డి, బున్యదిపురం నరేందర్, తోమలపల్లి కృపాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల వార్షికోత్సవన్ని ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

**టీ మీడియా, ఫిబ్రవరి 27, వనపర్తి బ్యూరో :**



పాఠశాల వార్షికోత్సవన్ని ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ స్థానిక వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోనీ 30 వ వార్డులో బ్లాసోమ్ పాఠశాల వార్షికోత్సవన్నికి ముఖ్య అతిథిగా వాకిటి శ్రీధర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రహీం, ఉన్నాసా బేగం, అనురాధ, సుధాకర్, కురుమన్నా, రఘు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వాకిటి శ్రీధర్ ను ఘనంగా సన్మానం చేశారు.

## కెనడాలో భారతీయ దౌత్యవేత్తలను బెదిరించారు

• మంత్రి జైశంకర్

**టీ మీడియా, పిబ్రవరి 27, న్యూఢిల్లీ:**



కెనడాలో ఉన్న భారతీయ దౌత్యవేత్తలకు బెదిరింపులు వచ్చినట్లు కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ తెలిపారు. పదేపదే దౌత్యవేత్తలను బెదిరించడం వల్లే కెనడాలో వీసాల జారీ నిలిపివేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ అంశంలో కెనడా ప్రభుత్వం నుంచి కూడా తమకు ఆశించిన స్థాయిలో సహకారం అందడం లేదన్నారు. గత ఏడాది సెప్టెంబర్‌లో.. కెనడా పౌరులకు వీసాలు జారీ చేయడాన్ని ఇండియా తాత్కాలికంగా నిలిపివేసిన విషయం తెలిసిందే. ఖలిస్తానీ నేత హర్‌దీప్ సింగ్ నిజ్జార్ హత్య కేసులో భారత్ పాత్ర ఉన్నట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించిన నేపథ్యంలో వీసాల జారీని ఆపేశారు. ఆ తర్వాత కొన్ని వారాలకు మళ్లీ వీసా జారీ ప్రారంభించారు. లండన్‌తో పాటు శాన్‌ఫ్రాన్సిస్‌కో కౌన్సులేట్‌లో జరిగిన దాడులకు సంబంధించిన దుండగులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి జైశంకర్ కోరారు. ఒ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ జైశంకర్ ఆ వ్యాఖ్యలు చేశారు.

## ఓటేసేందుకు ఆధార్ తప్పనిసరి కాదు

• ఈసీ క్లారిటీ

**టీ మీడియా, పిబ్రవరి 27, న్యూఢిల్లీ:**




రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఆధార్‌కార్డు ఉండాల్సిందేనంటూ జరుగుతున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. ఓటు వేయడానికి ఓటర్ల కు ఆధార్ కార్డు తప్పనిసరి ఏమీ కాదని స్పష్టం చేసింది. ఆధార్ లేకపోయినా ఓటు వేయొచ్చని తెలిపింది. ఓటరు కార్డు కానీ, లేదంటే, చెల్లుబాటు అయ్యే మరేదన్నా గుర్తింపు కార్డు చూపించి ఓటుహక్కు వినియోగించుకోవచ్చని స్పష్టతనిచ్చింది. పశ్చిమబెంగాల్‌లో వేల సంఖ్యలో ఆధార్ కార్డులను పనికిరాకుండా చేస్తున్నారంటూ తృణమూల్ ఎంపీలు సోమవారం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎన్నికల కమిషనర్ స్పష్టతనిచ్చారు. ఆధార్ కార్డు లేనివారిని ఓటు వేయకుండా అడ్డుకోబోమని టీఎంసీ బృందానికి తెలిపారు.

## అలజడి సృష్టించి ప్రజాహిత యాత్రను అడ్డుకోవాలనుకుంటున్నారు

• ఎంపీ బండి సంజయ్


**టీ మీడియా, పిబ్రవరి 27, సిద్ధిపేట :**



నన్ను అనవసరంగా గెలుకుతున్నారు. నేను శాంతియుతంగా ప్రజాహిత యాత్ర చేపడితే మీకేం వచ్చింది. ఎక్కడ నేను ఎవరిని వ్యక్తిగతంగా విమర్శించలేదని ఎంపీ బండి సంజయ్ అన్నారు. హుస్నాబాద్ మండలం రాములపల్లి నుంచి బండి సంజయ్ ప్రజాహిత యాత్ర పోలీసుల భారీ బందోబస్తు మధ్య కొనసాగుతున్నది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎంపీ బండి సంజయ్ పై మండిపడ్డారు. ఏదో అలజడి సృష్టించి యాత్రను అడ్డుకోవాలంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీ అభ్యర్థి ఎవరో నిలబెట్టండి గెలిస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటాను. లేకుంటే నువ్వు రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధమా అని సవాల్ విసిరారు.

## వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు విచారణ వాయిదా

**టీ మీడియా, పిబ్రవరి 27, హైదరాబాద్ :**



ఏపీ మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసును విచారిస్తున్న హైదరాబాద్‌లోని సీబీఐ న్యాయస్థానం మంగళవారం మరోమారు విచారణ జరిపింది. కేసు విచారణకు వైసీపీ ఎంపీ అవినాశ్‌రెడ్డి, గంగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, ఉదరు కుమార్, సునీల్ యాదవ్ కోర్టుకు హాజరయ్యారు. వాదనల అనంతరం కోర్టు మార్చి 12కు తదుపరి విచారణను వాయిదా వేసింది. కాగా, వివేకా హత్యకేసులో కడప ఎంపీ అయిన అవినాశ్‌రెడ్డి ఎనిమిదో నిందితుడిగా ఉన్నారు. ఇప్పటికే ఆయనను సీబీఐ పలుమార్లు విచారించింది. అనంతరం ఆయనను అరెస్ట్ చేసిన సీబీఐ రూ. 5 లక్షల చొప్పున రెండు పూచీకత్తులు తీసుకొని వెంటనే విడుదల చేసిన విషయం తెలిసిందే.

## లోన్‌యాప్ నిర్వాహకుల వేధింపులకు బీటెక్ విద్యార్థి బలి

**టీ మీడియా, పిబ్రవరి 27, హైదరాబాద్ :**



ఆన్‌లైన్ లోన్ యాప్ నిర్వాహకుల ఆగడాలు రోజురోజుకు శఅతి మించుతున్నాయి. లోన్‌యాప్ పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నప్పకి.. వారి దురాగాతాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి బలయ్యాడు. మనోజ్ అనే విద్యార్థి ఈఎంఐ కట్టకపోవడంతో లోన్‌యాప్ ఏజెంట్లు మనోజ్ బంధువులకు ఫోన్ చేశారు. దీంతో పరువు పోయిందని భావించిన మనోజ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**టీ మీడియా, పిబ్రవరి 27, అమరావతి :**



ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. భూసేకరణ ప్రక్రియలో సేకరించిన భూముల్లో ఇచ్చిన ప్లాట్స్‌ను రద్దు చేస్తూ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను ధర్మాసనం కొట్టివేసింది. రైతులకు ఇచ్చిన ప్లాట్స్‌ను రద్దు చేస్తూ ఇచ్చిన నోటీసులను కూడా హైకోర్ట్ ధర్మాసనం కొట్టేసింది. కమిషనర్, డిప్యూటీ తహశీల్దార్ ఇచ్చిన నోటీస్‌లు చెల్లవని న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్లాట్లను రద్దు చేస్తూ తమకు ఇచ్చిన నోటీసులను హైకోర్ట్‌లో రైతులు సవాల్ చేశారు. ఈరోజు విచారణకు రాగా... రైతుల తరపున న్యాయవాదులు కారుమంచి ఇంద్రనీల్ బాబు, ఆదినారాయణ రావు వాదనలు వినిపించారు. వీరి వాదనలను ధర్మాసనం పరిగణలోకి తీసుకుంది. మొత్తం 862 ప్లాట్లు రద్దు చేస్తూ సీఆర్‌డీఏ నోటీస్‌లు జారీ చేసింది. ఈ నిర్ణయం సీఆర్‌డీఏ చట్టం, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమని న్యాయవాదులు వాదనలు వినిపించారు. చట్టంలో మార్పులు తెచ్చామని ప్రభుత్వం చెప్పింది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం రద్దు నిర్ణయాన్ని హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది.

## పోలీస్ వాహనాలు తనిఖీ చేసిన సిపి

**టీ మీడియా, ఫిబ్రవరి 27, గోదావరిఖని:**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిది పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో వాహనాల పనితీరు వాటి నిర్వహణను రామగుండం సిపి శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. వాహనాల పనితీరు నిర్వహణపై రామగుండం ఎం టీ ఓ కన్న మధు, బెల్లంపల్లి ఎంటీవో శ్రీనివాసులు నివేదిక సీపీకి అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి మంచిర్యాల జోన్లలోని పోలీస్ స్టేషన్లో పరిధిలోగల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజాసేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని, మోటార్ వాహనాల అధికారులకు తెలిపారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మంచి కండిషన్లో ఉంచుకోవాలని, వాహన డ్రైవర్లకు ఆదేశించారు. పోలీసు అధికారులు ఆధీనంలో ఉన్నవాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి సుందర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు దామోదర్, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**టీ మీడియా, ఫిబ్రవరి 27, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం గుంటిపల్లి గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఉండి విద్యార్థులకు విద్యా బోధనను అందించారు.ఈ సందర్భంగా స్కూల్ హెడ్మాస్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ.. ఈనాటి పిల్లలే రేపటి పౌరులు విద్యార్థిని విద్యార్థులు మంచి వినయంతో సుగుణాలు కలిగి ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదువును అభ్యసించాలని విద్యార్థులకు వారు సూచించారు కృషి ఉంటే మనిషి ఋషులవుతారని వారు ఒక సూక్తి తెలియజేశారు ఇప్పటినుండే కష్టపడి చదివితే వై చదువుల్లో విజయం తప్ప అపజయము ఉండదని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ గౌతమి స్వచ్ఛంద వాలంటీర్ రాములు, విద్యార్థులే,డీఈవోగా కావేరి, ఎంఈఓ గా శ్రీ హర్షిత, హెడ్మాస్టర్ నవీన్ వారితో పాటు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలి

**టీ మీడియా, ఫిబ్రవరి 27, వనపర్తి బ్యూరో :**



ఉపాధి కూలీలకు రోజు కూలి 600 ఇవ్వాలి సంవత్సరానికి ?200 రోజుల పని దినాలు కల్పించాలి ఉపాధి హామీ చట్టంపై నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ విధానాలు తిప్పి కొట్టండి అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు తెలిపారు. మదనాపురం మండల కేంద్రంలో ఉపాధి సమస్యలు పరిష్కరించాలని దుప్పల్లి నుండి వివిధ గ్రామాల ప్రజలు మరియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మదనాపురం ఎంపీడీవో ఆఫీస్ వరకు పాదయాత్ర చేయడం జరిగింది కూలీలకు వారానికి ఒకసారి కూలి డబ్బులు ఇవ్వాలని రోజు కూలి 600 ఇవ్వాలని పని ప్రదేశాలలో టెంట్లు మెడికల్ కిట్లు మంచినీటి వసతి తట్ట బుట్ట తదితర సామాగ్రికి డబ్బులు చెల్లించాలని సమ్మర్ అలవెనుసులు ఇవ్వాలని పేస్లిప్పులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్, సంఘం మండల కార్యదర్శి ప్రసాద్, కెవిపిఎస్ జిల్లా నాయకులు వెంకట రాములు, వెంకటేష్, చెన్నయ్య, మండలంలోని వివిధ గ్రామాల కూలీలు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూరి

• శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్

**టీ మీడియా, ఫిబ్రవరి 27, వనపర్తి బ్యూరో :**




కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో ఇంటర్ బోర్డు ప్రకటించిన షెడ్యూలు ప్రకారం నేటి నుంచి మార్చి 20 వరకు జరగబోవు ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు.పరీక్ష కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదని, విద్యార్థులు సకాలంలో ఉదయం 8.30 గంటలలోపు తప్పనిసరిగా పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా జరగటానికి కళాశాల చుట్టుపక్కల 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రంలో అన్ని వసతులు ఏర్పాటు చేయటానికి సహకరించిన వైద్య, రెవిన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## తాగునీరు ఇప్పించండి

• ఖాళీ బిందెలతో మహిళల నిరసన

**టీ మీడియా, ఫిబ్రవరి 27,అనంతపురం :**



అనంతపురం నగరంలో తాగునీటి కోసం రోడ్డెక్కారు. ఈ మేరకు కార్పొరేషన్ కార్యాలయం వద్ద మహిళలు ఖాళీ బిందెలతో మంగళవారం నిరసన తెలిపారు. ప్రధాన గేటు ఎదుట బైఠాయించి అధికారులకు, పాలకవర్గానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కార్యాలయం గేట్లను తోసుకుంటూ కమిష రేట్‌లోకి దూసుకెళ్లారు. మహిళలకు మద్దతుగా ఈ ఆందోళనలో పురుషులు కార్యాలయం గేట్లను దూకి లోనికి ప్రవేశించారు. పోలీసులు అక్కడకు చేరుకుని గేట్లను మూసివేశారు. దీంతో మహిళలు గేటు వద్దే బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు హరిత, బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ.. అనంతపురంలో నెలల తరబడి తాగునీటి సరఫరా జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అధికారులకు చీమకుట్టినట్లైనా లేదన్నారు. పాతూరు, శారద నగర్, విజయనగర్ కాలనీ, బుడ్డప్పనగర్, నవోదయ కాలనీ తదితర ప్రాంతాల్లో నెల రోజులుగా నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం బాధ్యతా రాహిత్యమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ హరిత భర్త జయరాం నాయుడు మాట్లాడుతూ అధికారులు, పాలకులకు పన్నులు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంపై లేదని విమర్శించారు. మోటార్లను మరమ్మతు చేయించడం, కొత్త మోటార్లను కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కన్పిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు కార్పొరేషన్ వద్ద డబ్బులు లేవంటే తామే ప్రజలతో బిచ్చమెత్తి ఇస్తామని అన్నారు. ఈ సమస్యపై కమిషనర్ మేఘ స్వరూప్ స్పందించి ఆందోళనకారులతో మాట్లాడారు. ఇప్పటికే నగరంలో నీటి సరఫరా సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వెంటనే నీటి ట్యాంకర్లను పంపుతామని హామీ ఇచ్చారు. ఈ హామీతో మహిళలు ఆందోళన విరమించారు.



# రూ.500కే గ్యాస్ సిలిండర్..

## జీవో విడుదల చేసిన ప్రభుత్వం

**టీ మీడియా, పిబ్రవరి 27, హైదరాబాద్ :**
రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఆరు గ్యారెంటీల్లో భాగమైన మరో స్కీమ్ అమలుకు శ్రీకారం చుట్టింది. మహాలక్ష్మి పథకంలోని రూ.500కే గ్యాస్ సిలిండర్ స్కీమ్‌ను ప్రభుత్వం మంగళవారం ప్రారంభించింది. ఈ మేరకు మంగళవారం జీవో విడుదల చేసింది. సబ్సిడీ సిలిండర్ కోసం ప్రజాపాలనలో అప్లై చేసిన వారి లిస్ట్ ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా 39.5 లక్షల లబ్ధిదారులను ప్రభుత్వం గుర్తించింది. ఈ పథకానికి సంబంధించిన గైడ్ లైన్స్‌ను రిలీజ్ చేసింది. సబ్సిడీ గ్యాస్ సిలిండర్ కోసం ప్రభుత్వం మూడు క్రైటీరియాలను ప్రకటించింది. లబ్ధిదారులు తొలుత పూర్తి ధర చెల్లించి గ్యాస్ సిలిండర్ పొందాల్సి ఉంటుంది. ఆ తర్వాత రూ.500పోగా మిగిలిన సొమ్మును 48 గంటల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. అర్హుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గ్యాస్ కంపెనీలకు అందించింది.



# గగన్‌యాన్ కోసం ఎంపికైన వ్యోమగాములు వీరే..

**టీ మీడియా, పిబ్రవరి 27, తిరువనంతపురం:**
ఇస్రో తన గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం వ్యోమగాములకు శిక్షణ ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ ప్రతిష్టాతక మిషన్‌కు ఎంపికైన వ్యోమగాములను మంగళవారం ప్రధాని మోదీ దేశానికి పరిచయం చేశారు. ఇస్రో కీర్తిని చాటే ఆ నలుగురి పేర్లను ఆయన ప్రకటించారు. కేరళలోని తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో గగన్‌యాన్ మానవ యాత్రకు ఎంపికైన వ్యోమగాముల వివరాలను వెల్లడించారు. గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణ నాయర్, గ్రూప్ కెప్టెన్ అజిత్ కృష్ణనన్, గ్రూప్ కెప్టెన్ అంగద్ ప్రతాప్, వింగ్ కమాండర్ శుభాన్షు శుక్ల పేర్లను ప్రధాని మోదీ ప్రకటించారు. ఆ నలుగురికీ ఆయన ఆస్ట్రోనాట్ వింగ్స్‌ను అందజేశారు. తిరువనంతపురంలో ఉన్న విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆ నలుగురికీ వింగ్స్ బ్యాడీలను ప్రజెంట్ చేశారు.

# మెరుగైన భారత్ ఆవిష్కరణ దిశగా అడుగులు

## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్

**టీ మీడియా, పిబ్రవరి 27, న్యూఢిల్లీ:**
రాబోయే తరానికి మెరుగైన భారత్‌ను అందించడమే నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వ బాధ్యతని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. 2047 నాటికి డిజిటల్ మౌలిక సదుపాయాలు సహా తదుపరి తరం సంస్కరణల అమలును లక్ష్యంగా నిర్దేశించుకున్నామని చెప్పారు. 2014 నుంచి పలు వ్యవస్థాగత సంస్కరణలను చేపట్టామని తెలిపారు. వికసిత్ భారత్ 2047 పేరిట ఫిక్కీ నిర్వహించిన సదస్సును ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడోసారి అధికార పగ్గాలు చేపట్టిన అనంతరం సంస్కరణలను ముందుకు తీసుకువెళుతుందని




స్పష్టం చేశారు. భారత్‌ను వికసిత్ భారత్‌గా ఆవిష్కరించే క్రమంలో ప్రభుత్వానికి పరిశ్రమల నుంచి తోడ్పాటు అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్ తరానికి మెరుగైన భారత్‌ను అందించేలా తమ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని చెప్పారు. రాబోయే రోజుల్లో యువత ఇక్కడే ఉంటూ ఉపాధి పొందేలా స్వయం సమృద్ధి సాధిస్తామని, దేశాన్ని ప్రేమించినా బతకుతెరువు కోసం విదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి మున్ముందు తలెత్తదని అన్నారు. అభివృద్ధి లక్ష్యాలను చేరుకునే క్రమంలో మెరుగైన డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం నెలకొందని మంత్రి వివరించారు.

# వైసిపి నేతలు ఇంకెంత దిగజారిపోతారో ఊహించలేం

## వైఎస్ షర్మిల

**టీ మీడియా, పిబ్రవరి 27, అమరావతి:**
క్రికెటర్ హనుమ విహారి పట్ల ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) తీరుపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల స్పందించారు. ఇంతకంటే సిగ్గుచేటు విషయం ఇంకేమన్నా ఉంటుందా అని ఆమె మండిపడ్డారు. అన్నింటిలో నీచ రాజకీయాలు చేస్తున్న వైసిపి వాళ్లు, ఇప్పుడు క్రీడలపైనా కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర గౌరవాన్ని అన్ని విధాలుగా నాశనం చేసిన ఈ నేతలు.. ఇంకా ఎంత దిగజారిపోతారో ఊహించలేమన్నారు."ఆడుదాం ఆంధ్రా అంటూ రెండు నెలలు సినిమా స్టంట్స్ చేయించిన వైసిపి నేతలు, అసలు ఆడుతున్న ఆటలు ఇవేనా? ఆటగాళ్ల భవితను, ఆత్మవిశ్వాసాన్ని ఇలా నాశనం చేస్తారా? ఇది ఆంధ్రా క్రికెట్ అసోసియేషనా.. అధ్వానపు క్రికెట్ అసోసియేషనా? ఈ విషయంపై వెంటనే విచారణ జరగాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.



# హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటే

- మాజీ మంత్రి హరీశ్‌రావు

**టీ మీడియా, ఫిబ్రవరి 27, హైదరాబాద్ :**
హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది అని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారంలోకి రాగానే, ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని, ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పిన కాంగ్రెస్, నేడు మాట తప్పిందని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పేరిట ఫీజు వసూలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందన్నారు. నో ఎల్ఆర్ఎస్ %--% నో బీఆర్ఎస్ అంటూ గతంలో ప్రజలను రెచ్చగొట్టి ఇప్పుడు ఎల్ఆర్ఎస్‌కు ఫీజులు వసూలు చేస్తామనడం కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలకు నిదర్శనమని చెప్పారు. కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, గతంలో చేసిన ప్రకటనలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్‌ను ఎలాంటి ఫీజులు లేకుండా అమలు చేయాలి. లేదంటే మోసపూరిత హామీ ఇచ్చినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నా అని హరీశ్‌రావు తన ట్వీట్‌లో పేర్కొన్నారు.





# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..


నలుగురు మావోయిస్టులు హతం

**టీ మీడియా, పిబ్రవరి 27, ఛత్తీస్‌గఢ్ :**
ఛత్తీస్‌గఢ్ లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మంగళవారం బీజాపూర్ జిల్లా చోటే తుంగాలి అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. అటవీ ప్రాంతంలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్, సీఆర్‌పీఎఫ్ జవాన్లు మంగళవారం సంయుక్త ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో వారికి మావోయిస్టులు తారసపడ్డారు. ఈ క్రమంలో పోలీసుల నుంచి తప్పించుకునేందుకు మావోయిస్టులు కాల్పులు జరిపారు. పోలీసులు సైతం ఎదురుకాల్పులకు దిగి నలుగురు మావోయిస్టులను మట్టుపెట్టారు. ఘటనాస్థలం నుంచి భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఇంకా గాలింపు కొనసాగుతోంది.

## ఇంటర్ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలియజేసిన

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

డా.జి. చిన్నారెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 27, వనపర్తి బ్యూరో :** రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులందరూ కూడా ఒత్తిడి లేకుండా సమయపాలన పాటిస్తూ పరీక్షలు బాగా రాయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి ఇంటర్ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలియజేయడం జరిగింది. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి కి లోను కాకుండా పరీక్షలు రాయాలని తెలిపారు.

Regd. No. 100/20
T MEDIA
టీ-మీడియా ఆన్‌లైన్ సర్వీసెస
కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ నిబంధనలు
ప్రకారం మీడియా (యూట్యూబ్‌లు, వెబ్‌సైట్‌లు, ఈ పేపర్స్ తదితర)
గుర్తింపు కోసం చట్టపరమైన ఇబ్బంది లేకుండా
అవసరం అయిన సర్టిఫికేట్ల
దరఖాస్తులు ప్రాసెసింగ్ చేయబడును.
టీ- మీడియా ఆన్‌లైన్ సర్వీసెస్ : 8500515365